జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..


జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 19-2-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 252 పేజీలు: 4 వెల: రూ.7








* రెండడుగుల రోడ్డు.. జీ ప్లస్2 భవనం * గుడివీధిలో నిబంధనలకు వ్యతిరేకంగా భవన నిర్మాణం * ప్లాన్ ఒకటి.. నిర్మాణం మరొకటి * భవన యజమానికి టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ అండదండలు * భవన నిర్మాణంపై గతనెల 21న ఫిర్యాదు * కాసులకు కక్కుర్తిపడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లని టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్

# అక్రమ.. నిర్మాణం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 18 (వార్త):** శ్రీకాకుళం నగరం నడిబొడ్డున గుడివీధిలో నిబంధనలకు వ్యతిరేకంగా భవన నిర్మాణం జరుగుతున్నా నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదు. గుడివీధిలో రెండు అడుగుల రోడ్డులో జీ ప్లస్ 2 భవన నిర్మాణాన్ని నిబంధనలకు వ్యతిరేకంగా యజమాని కలిశెట్టి అప్పలనాయుడు నిర్మిస్తున్నాడు. నిబంధనల మేరకు రోడ్డు లేని స్థలంలో భవన నిర్మాణానికి ప్లాన్ ఎవరిచ్చారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు ఈ భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వడంపై.. కాసులకు అమ్ముడుపోయారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అడ్డగోలుగా నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణంపై గతనెల 21న గుడివీధి సచివాలయ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ జీవన్‌కుమార్‌కు పలువురు ఫిర్యాదు కూడా చేశారు. చర్యలు చేపట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ కాసులకు కక్కుర్తిపడి దగ్గరుండి నిర్మిస్తున్నట్టు స్థానికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఈవిషయాన్ని నగరపాలక సంస్థ అధికారులకు తెలియజేయకుండా గుట్టుచప్పుడు కాకుండా భవన నిర్మాణం చేయిస్తున్నాడని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఎవరైనా ఈ భవన నిర్మాణం ఎలా చేపడుతున్నారని ప్రశ్నిస్తే అంతా మా ఇష్టమని, ఎవరేం చేసుకుంటారో చేసుకోండని, తాము నగరపాలక సంస్థ అధికారులకు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ముడుపులు ఇచ్చామని నిర్మాణదారులు బహిరంగంగానే చెప్పుకోవడం చర్చనీయాంశంగా మారింది. కాగా, నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణంపై బీజేపీ నేత తమ్మినేన గోవిందరావు నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్‌కు న్యాయవాది కూన రాజారావు సైతం ఫిర్యాదు చేశారు. ఈ విషయమై కలెక్టర్, ఎస్పీ, నగరపాలక సంస్థ కమిషనర్ దృష్టికి తీసుకువెళతామని వారు పేర్కొన్నారు.



Dt. 18-02-2

To the Assistant Muncipal Commissinor, Srikakulam Municipal Corporation.

Respected sir

I submitted complaint to the Gudiveedi sachivalayam situated at Koteswara Temple Gudiveedi dt. 21_01-2025 as for narms and rules and the same was acknowledged by Jieevan Kumar planning section assistant. Since then Jeevan Kumar assisting and encresing to the Kalisetti Appopallanaidu to construct the second floor against to the plan till the day. On today morning also attended and guiding that how to finishing the setback areas which are against the plan with anticipating your visit. On every moment of Jivan Kumar encouraged the Applla Naidu. I here with submitting my earlier complaint along with relevant electronic evidence of proof. So I humbly requesting you kindly take necessary action on my earlier complaint as well as againist the said Jeevan Kumar.

Thanking you sir

Kuna Raja Rao advocate, Gudhiveedhi,

Srikakulam Town and District

Mobile No 9440028468

18/2/2025

# విదేశాల్లో ఉద్యోగాలంటూ.. దోచేశారు!

* కోటి రూపాయల వరకు నిరుద్యోగుల నుంచి వసూలు
* కోటబొమ్మాళి శ్రీ మారుతి వెల్డింగ్ ఇనిస్టిట్యూట్ ఎదుట బాధితుల ఆందోళన
* ఇనిస్టిట్యూట్ నిర్వాహకుడితో బాధితుల వాగ్వాదం
* కోటబొమ్మాళి పోలీస్‌స్టేషన్ ఎదుట బాధితుల ఆందోళన




**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18 (వార్త):** విదేశాల్లో ఉద్యోగాలంటూ మోసం చేసి కోటి రూపాయల వరకు వసూలు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. సంతబొమ్మాళి మండలం నరసాపురం పంచాయతీ బడే నరసాపురం గ్రామానికి చెందిన మోడీ భాస్కర్ రెడ్డి కోటబొమ్మాళి శ్రీ మారుతి వెల్డింగ్ ఇనిస్టిట్యూట్ నిర్వహిస్తున్నాడు. ఇటలీలో ఉద్యోగాలంటూ ఇనిస్టిట్యూట్‌లో పలువురు యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, వారి నుంచి సుమారు కోటి రూపాయల వరకు వసూలు చేశాడు. గడువు దాటిన ఉద్యోగాలు రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన యువకులు మంగళవారం కోటబొమ్మాళిలోని ఇనిస్టిట్యూట్ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బాధితులంతా భాస్కర్‌రెడ్డితో వాగ్వాదానికి దిగారు. మా డబ్బులు మాకివ్వాలని పట్టుబట్టారు. మీరిచ్చిన డబ్బులను ఏజెంట్‌కు ఇచ్చి నేను మోసపోయానని భాస్కర్ రెడ్డి సమాధానం ఇచ్చాడు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మా డబ్బులు మాకివ్వాలంటూ బాధితులంతా పట్టుబట్టారు. దీంతో భాస్కర్‌రెడ్డి వారి నుంచి తప్పించుకుని కోటబొమ్మాళి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. దీంతో బాధిత యువకులంతా కోటబొమ్మాళి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఆందోళనకు దిగారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం





## పైడిగాం ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే అశోక్

**సోంపేట, ఫిబ్రవరి 18 (వార్త):** నాలుగు మండలాల పరిధిలోని వేలాది ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందిచే పైడిగాం ప్రాజెక్టును ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ రాంగోపాల్, ఎస్ఇ కృష్ణారావు, ఈఈ, డీఈ, ఏఈలు పాల్గొన్నారు. అలాగే కంచిలి మండలం గంగా సాగరం, ఇచ్ఛాపురం మండలంలో రాజ్ ఘయ్ ఛానల్, కేసుపురం ఛానల్ పరిశీలించారు.

# ఉప్పు పరిశ్రమపై పోర్ట్ యాజమాన్యం దౌర్జన్యం

*** ఎటువంటి సమాచారం లేకుండా రోడ్డు నిర్మాణం * అడ్డుకున్న ఉప్పు తయారీ యాజమాన్యం**

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18 (వార్త):** నౌపడ ఉప్పు పరిశ్రమపై మూలపేట పోర్ట్ యాజమాన్యం దౌర్జన్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై ది నౌపడ సాల్ట్ రన్1956 ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం, సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. ఎటువంటి సమాచారం లేకుండా నష్టపరిహారం చెల్లించకుండా తమ ఆధీనంలో ఉన్న ఉప్పు మడులపై పోర్ట్ యాజమాన్యం చేపట్టే రోడ్డు నిర్మాణ పనులను ఎన్.ఎస్ కంపెనీ మేనేజర్ దివాకర్ షా తో పాటు ఉప్పు కార్మికులు, సిబ్బంది మంగళవారం అడ్డుకున్నారు. కనీసం సమాచారం ఇవ్వకుండా పైసా నష్ట పరిహారం చెల్లించకుండా మీకు ఇష్టం వచ్చినట్లు రోడ్డు నిర్మాణం చేపట్టడం వలన ఉప్పు సాగుకు తీవ్ర నష్టం జరిగిందని పోర్ట్ సిబ్బందిని నిలదీశారు. జరిగిన నష్టాన్ని ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. అయినా పోర్టు సిబ్బంది అవేమి పట్టించుకోకుండా రోడ్డు నిర్మాణ పనులను కొనసాగించారు. దీంతో ఏమీ చేయలేక ఎన్.ఎస్ కంపెనీ సిబ్బంది, ఉప్పు కార్మికులు వెనుదిరిగారు. అనంతరం ఎన్ఎస్ కంపెనీ మేనేజర్ దివాకర్ షా మాట్లాడుతూ 1956వ సంవత్సరం నుండి 375.64 ఎకరాల్లో ఉప్పు సాగు చేస్తున్నామని తెలిపారు. రోడ్డు నిర్మాణానికి మా ఉప్పు భూములు ఎంత విస్తీర్ణం తీసుకుంటున్నారో పోర్ట్ యాజమాన్యం ఇంతవరకు చెప్పలేదని అన్నారు. జిల్లా కలెక్టర్



ఆధ్వర్యంలో పోర్టుకు సంబంధించి పలుమార్లు సమావేశాలు జరిగాయి తప్ప ఎంత నష్టపరిహారం ఇస్తారో చెప్పలేదని అన్నారు. కనీసం సమాచారం లేకుండా ఆదివారం నుండి మా ఆధీనంలో ఉన్న ఉప్పుమడుల మధ్య నుండి రోడ్డు నిర్మాణం దౌర్జన్యంగా చేపడుతున్నారని ఇదేమిటని ప్రశ్నించిన రోడ్డు పనులు ఆపకుండా కొనసాగించారని అన్నారు. ప్రతి సీజన్లో 30 వేలు నుండి 40 వేల టన్నుల ఉప్పు సాగు చేస్తున్నామని మూడు కోట్ల రూపాయల వరకు టర్నోవర్ చేస్తున్నామని తెలిపారు. అలాంటిది పోర్టు యాజమాన్యం దౌర్జన్యంగా రోడ్డు వేయడం వల్ల ఉప్పు సాగు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2015 సంవత్సరంలో కృష్ణపట్నం పోర్టు నిర్మాణంలో భాగంగా ఎకరా ఉప్పు భూములకు 15 లక్షల రూపాయలు నష్టపరిహారం అందజేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిది మూలపేట పోర్ట్ యాజమాన్యం అవి ఏవి పట్టించుకోకుండా దౌర్జన్యంగా నిర్మాణ పనులు చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై హైకోర్టుకు వెళ్తామని తెలిపారు.

## విద్యార్థులతో గెస్ట్ లెక్చరర్లు ముఖాముఖి

**సోంపేట, ఫిబ్రవరి 18 (వార్త):** బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.రామారావు ఆధ్వర్యంలో బొటనీ, ఫిజిక్స్, కామర్స్ డిపార్ట్మెంట్స్‌లో గెస్ట్ లెక్చర్స్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. బొటనీ డిపార్ట్మెంట్ లో రిటైర్డ్ బొటనీ లెక్చరర్ బి.హరిప్రసాద్ క్లైమేట్ చేంజ్ ఆన్ ప్లాంట్స్ అనే అంశంపై, ఫిజిక్స్ డిపార్ట్మెంట్‌లో అప్లికేషన్ ఆఫ్ రామన్ ఎఫెక్ట్ అనే అంశంపై, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాయల సత్యనారాయణ కామర్స్ డిపార్ట్మెంట్‌లో ఆడిటింగ్-ఇన్వెస్టిగేషన్ అనే అంశం పై విద్యార్థులకు అర్థమైన రీతిలో అవగాహన కలిగించారు. పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ గెస్ట్ లెక్చర్స్ కార్యక్రమం వల్ల విద్యార్థులకు ఆయా సబ్జెక్ట్‌ల్లో లోతైన విషయ అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోటనీ లెక్చరర్ పి.స్నేహలత, ఫిజిక్స్ లెక్చరర్ టి.రాజేంద్రప్రసాద్, కామర్స్ లెక్చరర్లు టి.నీలకంఠము, జి.శంకరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.రామకృష్ణ, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ బడ్డ రాంబాబు, తెలుగు లెక్చరర్ జి. రాజేంద్రప్రసాద్, హిస్టరీ లెక్చరర్ ఎస్.వెంకట అప్పారావు, మాథ్స్ లెక్చరర్ బల్లెడ జగదీశ్వరి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కేంద్ర బడ్జెట్‌పై మేధావులతో సమావేశం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి18 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని శ్రీ ఫంక్షన్ హాల్‌లో కేంద్ర బడ్జెట్ 2025-26పై మేధావులతో బుధవారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్టు బీజేపీ నాయకులు తెలిపారు. శాసన సభ బీజేపీ ఫ్లోర్ లీడర్, విశాఖ నార్త్ ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌తో పాటు బీజేపీ నాయకులు, మేధా వులు పాల్గొంటారన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ట



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 (వార్త):** టి.బరంపురం గ్రామంలో సీతారామ ఆలయం ప్రాంగణంలో ఉపఆలయ దీపారాధన మండపంలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహాలను మంగళవారం ప్రతిష్ఠించారు. ఉదయం గణపతి పూజ అఖండ దీపారాధన పుణ్యాహవాచనం, హెూమం, అభిషేకాలు, జలాది వాసం ధాన్యాదివాశం, పుష్పాది వాసం పుష్పాది వాసం, విగ్రహ ప్రతిష్ట, పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. తదుపరి స్వామివారి అష్టోత్తర పూజ తోపాటు ప్రసాద వితరణ, అర్ధ ఏకాహం సంగీత భజన కార్యక్రమం, అన్నదాన, స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం శివరామ నాదస్వరం, అసీరమ్మ తల్లి కోలాట బృందం హరిపురం, నవగం భజగోవిందం, బాణాసంచాలతో, బాజాభజంతరాలతో నిర్వహంచారు. ఈ పూజా కార్యక్రమాలు ఆలయ ధర్మకర్తలు తిప్పన లక్ష్మీదేవి పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, ఇచ్ఛాపురం ఎంపీపీ బోరా పుష్ప, కంచిలి జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, టి బరంపురం సర్పంచ్ కారింగి త్రినాథ్ రెడ్డి, సీతారామ ఆలయం ఆస్థాన విధ్వంసులు చలపరాయి వినోద్ కుమార్, గొనప లక్ష్మణమూర్తి, గ్రామ పెద్దలు దక్కత మోహన్ రావు, ఏదురు కేదారి, దూపానా నూకరాజు, ధూపన నారాయణ, దక్కత వాసు, నాగిరెడ్ల మాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తమ్మారావుకు అండమాన్‌లో సన్మానం




**సోంపేట, ఫిబ్రవరి 18 (వార్త):** ఇచ్ఛాపురం నియోజకవర్గం తీరప్రాంత మత్స్యకార ఐక్యవేదిక అధ్యక్షునిగా కొద్ది నెలల క్రితం బాధ్యతలు స్వీకరించిన సోంపేట మండలం ఎకువూరు గ్రామానికి చెందిన బడే తమ్మారావుకు అండమాన్ మెరైన్ జెట్టి సమీపంలోని ఫిషరీస్ కార్యాలయంలో మంగళవారం రాత్రి ఘనంగా సన్మానించారు. 16 గ్రామాలకు చెందిన అభ్యుదయ సేవా సంఘం, మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో తమ్మారావు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలో 23 గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తీరప్రాంత మత్స్యకార ఐక్యవేదిక ఏర్పాటు చేసి సుమారు రెండు దశాబ్దాలు కావస్తుందన్నారు. మత్స్యకారులు సమస్యలు పరిష్కరించడంలో వేదిక అన్నివేళలా అండగా నిలుస్తుందని తెలిపారు. అండమాన్ లో నివసిస్తున్న వివిధ గ్రామాల చెందిన ప్రజలంతా ఐక్యమత్యంతో ఉండాలని ఏవైనా సమస్యలు ఏర్పడితే తమ వంతుగా అక్కడి నుంచి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు బైపల్లి హేమరాజు, పి నాగేశ్వరరావు, సూరాడ మహేష్, కొండ యాదవరావు, దాసరి యోగేశ్వరరావు, వంక మోహన్, దుమ్ము జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అరకభద్ర వంతెనపై అప్రోచ్ పూర్తి చేయండి

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి18 (వార్త):** బహుదా నదిపై అరకభద్ర వద్ద నిర్మించిన వంతెనకు ఇరువైపులా ఆరు నెలల క్రితం నిర్మించిన రోడ్డు నిర్మించాలని సీడప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు. వంతెనకు ఇరువైపులా టో వాల్ నిర్మాణం చేయలేదని, ఒక్కసారిగా వరద వస్తే మొత్తం రోడ్డు కింద మట్టి కొట్టుకుపోతుందన్నారు. సంబంధిత అధికారులకు గతంలో పైన పేర్కొన్న లోపాలు సరిదిద్దమని తెలియజేసినా పట్టించుకోలేదన్నారు.





## జ్ఞానజ్యోతి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**వంగర, ఫిబ్రవరి 18(వార్త):** జ్ఞాన జ్యోతి శిక్షణను అంగన్వాడి టీచర్లు సద్వినియోగం చేసుకోవాలని వంగర మండల విద్యాశాఖ అధికారి-2 ఖండాపు జగదీశ్వరి సూచించారు. పాఠశాల విద్యాశాఖ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఎస్ సి ఆర్ టి, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో వంగర మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడి టీచర్లకు ఆరు రోజులు పాటు ఏర్పాటుచేసిన జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్(సాల్ట్ )లో భాగంగా జ్ఞాన జ్యోతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. 0-8 ఏళ్ల పిల్లలకు సంరక్షణ మరియు విద్య సురక్షితమైన భద్రత కలిగిన ప్రేమ పూర్వక వాతావరణాన్ని కలిగి ఉండడానికి ఈ సి సి ఏ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అనుబంధ పోషక ఆహారం, పూర్వ -ప్రాథమికవిద్య, పో షణ మరియు ఆరోగ్య విద్య, వ్యాధి నిరోధక టీకాలు, ఆరోగ్య పరిరక్షణ,0-6 ఏళ్ల పిల్లలకు సమగ్ర అభివృద్ధి కోసం రిఫరల్ సేవలు అంగన్వాడి కేంద్రాల నుంచి అందించడం జరుగుతుందని జగదీశ్వరి వివరించారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పిల్లలను మరింతగా తీర్చిదిద్దేలా అంగన్వాడి టీచర్లు కృషి చేయాలని ఎంఈఓ జగదీశ్వరి సూచించారు. బి. శ్రీనివాసరావు, కె.కిషోర్ కుమార్, ఎం.లక్ష్మీనారాయణలు డిఆర్పిలుగా వ్యవహరించి బాల్యారంభ సంరక్షణ, విద్య, భారతదేశంలో ఇటీవల పాలసీ విధానము, సాల్ట్, పిల్లల స్వభావము లక్షణాలు అభ్యసన మెదడు అభివృద్ధి పై ప్రభావం చూపి అంశాలు, సమగ్ర అభివృద్ధి అంశాల పట్ల అంగన్వాడి టీచర్ల శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో అంగన్వాడి సూపర్వైజర్లు డి.కళ్యాణి, జి.రజని, జి.అమ్మనమ్మలు, అంగన్వాడి టీచర్లు, సిఆర్ఎంటిలు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు జ్ఞానజ్యోతి శిక్షణ



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18 (వార్త):** మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో అంగన్వాడి టీచర్లకు జ్ఞానజ్యోతి మండలస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు కురమాన అప్పారావు, ఎస్ విశ్వనాథం, జి.సి.డి.ఓ పీవో నాగరాణి, ఎంపీడీవో రామారావు స్థానిక ప్రధానోపాధ్యాయులు పివి రమణమ్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కే సాయిరాం మాస్టారూ, అప్పన్న మాస్టారు, ప్రకాష్ రెడ్డి మాస్టారు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లతో పాటు ఎంఆర్సి సిబ్బంది సిఆర్ఎంటిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**వంగర, ఫిబ్రవరి 18(వార్త):** మండల వ్యవసాయ అధికారి తట్టికోట కన్నబాబు ఆధ్వర్యంలో మంగళవారం శివ్వాం, మద్దివలస గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే వివిధ పథకాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, యంత్ర పరికరాలు, డ్రిప్పు స్ప్రింక్లర్ పైపులు మొదలైన వాటికి అర్హత పొందుతారని తెలిపారు. ప్రతి ఒక్క రైతు ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ బుక్, లేదా వన్ బి, రిజిస్టర్ మొబైల్ నెంబర్ గల ఫోన్ తో మీ రైతు సేవ కేంద్రం పరిధిలోని సిబ్బందిని సంప్రదించాలన్నారు. డ్రిప్పు90 శాతం రాయితీపై , స్ప్రింక్లర్ పైపులు చిన్న, సన్నకారు రైతులకు 55 శాతం రాయితీపై అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు మురళి, నవీన్ రైతులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# ఎన్టీఆర్ కాలనీ.. కబ్జా



* యథేచ్ఛగా స్థలాల ఆక్రమణ * ముడుపులు తీసుకుని వదిలేస్తున్న కొందరు రెవెన్యూ అధికారులు * కబ్జాదారులకు అండగా ఓ హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 18(వార్త): ఇచ్ఛాపురం పట్టణంలోని పాతాళ సిద్దేశ్వర ఆలయం సమీపంలో గల ఎన్టీఆర్ కాలనీ (గతంలో జగనన్న కాలనీ)లో జోరుగా స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. ఇక్కడ సుమారు 130 మంది నిరుపేదలకు గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించడంతో సుమారు 30 మంది వరకు ఇల్లు నిర్మించుకుంటున్నారు. ఇటీవలే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నాలుగు లక్షల రూపాయల వరకు ఇంటి నిర్మాణానికి మంజూరు చేస్తున్నడంతో మళ్లీ నిర్మాణాలు జోరందుకుంటున్నాయి. ఇప్పటికే ఈ కాలనీలో నీటి సదుపాయం విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేశారు. రోడ్లు, కాలువలు వంటి మౌలిక వసతులు ఇంకా చేపట్టాల్సి ఉంది. భవిష్యత్తులో ఈ కాలనీ పెద్ద కాలనీగా మారిపోతుంది. ఎక్కువ మంది ఈ ప్రాంతంలో గతంలో ఆసక్తి కనపరచినప్పటికీ ప్రస్తుతం ఇళ్ల నిర్మాణానికి ముందుకు వస్తున్నారు. ఇదే అదునుగా చూసుకొని కొందరు ఆక్రమణలు చేస్తున్నారు. కొందరు రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయి. ఈ కబ్జాదారులకు ఓ హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ అండదండలు కూడా ఉన్నాయని తెలుస్తోంది. ఎవరైనా నిజమైన అర్హులైన లబ్ధిదారులు నిర్మాణానికి ముందుకు వస్తే జియో టాగింగ్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాను చెప్పిన మేస్త్రి కి, కాంట్రాక్టర్‌కు అవకాశం ఇస్తేనే జియో టాగింగ్ చేస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వాలు మారిన హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సామాజిక వర్గం కారణంగా బదిలీ కాకుండా ఇక్కడే తిష్ట వేసుకుని కూర్చున్నాడు. ఇళ్ల నిర్మాణానికి గతంలో మంజూరైన లబ్ధిదారులు ముందుకు వచ్చి స్థలం చూపించమని అడిగితే.. ఎప్పుడో 20 ఏళ్ల క్రితం మీ కుటుంబానికి ఇల్లు మంజూరైందని, ఇప్పుడు మీకు ఈ స్థలం లేదని చెబుతున్నాడు. ఇటువంటి స్థలాల్లో తనకు నచ్చిన వ్యక్తులకు కట్టబెట్టి లక్షల్లో అర్జిస్తున్నాడని కొందరు చెబుతున్నారు. వీరికి మరో ముగ్గురు వ్యక్తులు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు ఈ కబ్జాలను, వారికి సహకరిస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 'ప్రధాని మోదీ కులంపై అసత్య ప్రచారం తగదు'



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 18(వార్త):** నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా అయ్యాకే తన కులాన్ని ఓబీసీగా ప్రకటించుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్య ప్రచారం చేయడం తగదని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కన్వీనర్ పసుపులేటి సురేష్ సింగ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రధాన మంత్రిగా రాణిస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో బిసి కుల గణనను తప్పుల తడకగా సాగించి, బిసిలను అణిచి వేసి, ప్రజలను పక్క దారి పట్టించేందుకే నరేంద్ర మోదీ కులాన్ని అక్కడి సీఎం రేవంత్ రెడ్డి తెరపైకి తెచ్చి, తప్పుడు ప్రచారం చేస్తూ, బీసీలపై విషం చిమ్ముతున్నారన్నారు.



## నిత్యం వెలుగులు

### * పంచాయతీలకు పట్టదు.. వీధి దీపాలు ఆరవు
### * వృథా అవుతున్న విద్యుత్

**సోంపేట, ఫిబ్రవరి 18 (వార్త):** ఏ పంచాయతీ చరిత్ర చూసినా ఏమున్నది అన్న చందాన రాత్రి పగలు వెలుగుతున్న వీధి దీపాలు బట్టి అర్థం చేసుకోవచ్చు. సోంపేట మండలంలోని 23 పంచాయతీలలో బారువ, సోంపేట మేజర్ పంచాయతీలు మినహాయిస్తే మిగిలిన 22 గ్రామపంచాయతీలలో వీధిదీపాలు రాత్రి, పగలు అన్న తేడా లేకుండా నిత్యం వెలుగుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితి అనేక ఏళ్లుగా కనిపిస్తున్న ఆయా గ్రామపంచాయతీల కార్యవర్గాలు, గ్రామాల్లో ఉన్న యువజన సంఘాలు ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. నిరంతరం వెలుగుతున్న విద్యుత్ దీపాలతో విద్యుత్ వృథా కావడమే కాకుండా, లైట్లు తరచూ పాడైపోతున్నాయి. ఇకనైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు దీనిపై స్పందించి గ్రామపంచాయతీలో నిరంతరం వెలుగుతున్న విద్యుత్ దీపాలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## పిల్లల్లో అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపరచాలి



**మెళియాపుట్టి, ఫిబ్రవరి 18(వార్త):** పిల్లలలో అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపరచాలని ఎంపీడీవో నరసింహా ప్రసాద్ పండా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావాలన్న ఉద్దేశంతో ఎన్ఈపీ 2020లో భాగంగా ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాకశాస్త్రంలో 3 నుంచి 8 సంవత్సరాల పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపడుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖాధికారుల నేతృత్వంలో అంగన్వాడీ టీచర్లకు ఆరు రోజుల పాటు శిక్షణ తరగతులను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం స్థానిక కొసమాల పాఠశాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరసింహా ప్రసాద్ పండా ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారులు మొదటిరోజు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరంలో సుమారు 108 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి పిల్లల్లో అభ్యాసన సామార్థ్యాల అభివృద్ధికి పలు సూచనలను అందించారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో వారితో పాటు ఐసీడీఎస్ పీవో విమలా రాణి, మండల విద్యాశాఖాధికారులు దేవేందర్, మల్లారెడ్డి పద్మనాభం, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల హాజరు తనిఖీ

**పలాస, ఫిబ్రవరి 18 (వార్త):** కాశీబుగ్గ ఉన్నత పాఠశాల రోడ్డులోని మస్తరు పాయింట్‌లో పారిశుద్ధ్య కార్మికుల హాజరును మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు మంగళవారం పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే కాశీబుగ్గ పాత బస్టాండ్ రోడ్‌లో గల అన్న క్యాంటీన్‌ను సందర్శించారు.

## కిష్టిపురంలో మెగా వైద్య శిబిరం

**పలాస, ఫిబ్రవరి 18 (వార్త):** గ్లో సంస్థ, జెమ్స్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో కిష్టిపురంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 170 మందికి ఉచిత వైద్యం అందించారు. ఈ శిబిరంలో రోగులకు వైద్యులు పృథ్వీరాజ్, మాలిని వైద్యసేవలు అందించగా, ఎగ్జిక్యూటివ్ ప్రదీప్, జిమ్స్ హాస్పిటల్ కోఆర్డినేటర్ చిన్నారావు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు దువ్వాడ హర్ష నాయుడు, బుర్లే కృష్ణంరాజు, తులసి రావు, డిలేశ్వరావు, బాబురావు, నాగరాజు , ప్రసాద్, ధర్మ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



# స్త్రీ పురుషులు సమానమే

### * గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం * అబార్షన్లకు గల కారణాలు సేకరించాలి * జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.బాల మురళీ కృష్ణ




**శ్రీకాకుళం, ఫిబ్రవరి18 (వార్త):** జిల్లాలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు జరిపిన పిదప వివరాలు వెల్లడించడం చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బాల మురళీకృష్ణ అన్నారు. అటువంటి స్కానింగ్ సెంటర్లపై, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా సెంటర్ల లైసెన్స్‌లను రద్దుచేయడం జరుగుతుందని హెచ్చరించారు. గర్భస్థ శిశు స్థితిగతులు, సమస్యలు తెలుసుకునేందుకే స్కానింగులు చేయాలే తప్పా, వీటిని ఆసరాగా తీసుకుని గర్భస్థ శిశు వివరాలు వెల్లడించడం నేరమన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలు మేరకు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ (పి.సి.పి.ఎన్.డి.టి) చట్టం అమలుపై కెపాసిటీ బిల్డింగ్ శిక్షణా సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మాట్లాడుతూ జిల్లాలో 108 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ప్రతి స్కానింగ్ సెంటరులో సి.సి కెమెరాల ఏర్పాటుచేయడంతో పాటు ఆయా కేంద్రాలపై ప్రోగ్రాం అధికారుల ద్వారా ఎప్పటికపుడు తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఇకపై ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగే అబార్షన్ల వివరాలతో పాటు అందుకు తగిన కారణాలను తమకు సమర్పించాలని స్పష్టం చేశారు. సమాజంలో బాల బాలికలిద్దరూ సమానమేనని, స్త్రీల పట్ల వివక్ష ఉండరాదని వివరించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమనే కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని, బాలికల పట్ల వివక్ష లేకుండా సమాజంలో చైతన్యం తీసుకురావాలన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణపై గ్రామ స్థాయి నుండి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమాజంలో స్త్రీల నిష్పత్తి తక్కువగా ఉండ డానికి కారణం ఆడపిల్లల జననాలు తగ్గడమేనని స్పష్టం చేశారు. ఆడ,మగ తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిం చడం తప్పన్నారు. శారీరకంగా, మానసికంగా సిద్ధం ఉన్నప్పుడే వివాహాలు చేయాలని ఆయన వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డెమో వెంకటేశ్వరరావు, హెల్త్ ఎడ్యుకేటర్స్ ఎస్. సూర్యకళ, హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహిని, డిఐఓ రాందాస్, అద నపు జిల్లా వైద ఆరోగ్య శాఖ అధికారి తాడేలా శ్రీకాంత్, టెక్కలి డిప్యూటీ డా.మేరీ కుమారి, డా.ఆర్.శ్రీనివాస రావు, ఎపియా మలాజిస్ట్ డా. పి.సుజాత, పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్, ప్రభుత్వం, ప్రయివేటు స్కాన్ సెంటర్ల వైద్యాధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డిప్యూటీ డెమో వెంకటేశ్వరరావు, హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహిని పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించండి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 18 (వార్త):** గత మూడేళ్లుగా 1962 పశు సంచార వాహనాల్లో విధులు నిర్వహిస్తున్న రాష్ట్రంలో సుమారు 1100 మంది ఉద్యోగులను, జిల్లాలోని 72 మందిని అర్థాంతరంగా నిలిపివేయడం ప్రభుత్వానికి తగదని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు రౌతు సూర్యనారాయణ తెలిపారు. నగరంలో పశుసంవర్థక కార్యాలయం వద్ద మంగళ వారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తాము గోవులను రక్షించేందుకు గోశాలలు వేలాదిగా ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెబుతోందన్నారు. కానీ రైతులకు ఆదాయాన్ని సమకూర్చి ఆపదలో అండగా నిలిచే మూగ జీవులైన ఆవులు, ఇతర పశువుల పట్ల నిర్దయగా వ్యవహరి స్తున్నారని తెలిపారు. అర్థాంతరంగా పశు సంచార వాహనాలు నిలిపివేయడంతో గ్రామీణ ప్రాంతాల్లోని పశువులకు సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడే ప్రమాదం ఉందని చెప్పారు. దీంతో గ్రామీణ ప్రాంత రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఇది కూటమి ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. ఇదిలా ఉంటే గత మూడేళ్లుగా ఈ వాహనాల్లో చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తూ మూగ జీవాల రక్షణకు అతి తక్కువ వేతనంతో సేవలందిస్తున్న ఉద్యోగులు తొలగించడంతో వారితో, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆకలితో అలమటించే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్థానిక మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని పలు శాఖల్లో ఉన్న ఖాళీల స్థానంలో వారిని నియమించి ప్రత్యామ్నా యంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# జిల్లాలో 31 పోలింగ్ కేంద్రాలు

### * సజావుగా ఎన్నికలు జరిగేలా చర్యలు * అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, డీఆర్వో వెంకటేశ్వరరావు * ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై శిక్షణ




**శ్రీకాకుళం, ఫిబ్రవరి18(వార్త):** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, డిఆర్ఓ ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓల మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో మంగళవారం పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 31 పోలింగ్ కేంద్రా లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వ హణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమన్నారు. ఈనెల 27న జిల్లాలో జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో కేటాయించిన విధులను బాధ్యతగా, నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. నివేదికలను త్వరగా అందజేయాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రాజా, సి సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546